# అన్ని తరహా పోటీ పరీక్షలకు

**S.I , CONSTABLES, GROUPS, DSC, VRO, VRA, etc.**

బాలు పబ్లికేషన్స్

# తెలంగాణ ఎకానమీ



(తెలుగు మీడియం)

# తెలంగాణ ఎకానమి

రూపకల్పనలో పాల్గొన్నవారు :


కె. శ్రీనివాస్ చౌహాన్, MBA, M.Sc., M.A, B.Ed.
(పోటీ పరీక్షల శిక్షకులు)

రమేష్ పిట్ల, MBA, M.A, (Eco.)
ఆర్థికాంశాల విశ్లేషకులు

కె. వెంకట లక్ష్మి, M.A, B.Ed.



BALU PUBLICATIONS

# Flat No. 206, Lorvens Complex, Beside ICICI Bank,
Chaitanyapuri, Dilsukhnagar, Hyderabad - 500 060.
C : 9866222461, 9505502630   balupublications14@gmail.com

# తెలంగాణ ఎకానమి

(తెలుగు మీడియం)

తెలంగాణ వీరుడా! కారణజన్ముడా!
నీ త్యాగం వృథాపోదు, ఈ యాగం వృథా కాదు
నక్షత్రాల్లా ఆకాశానికెక్కిన అమరవీరులాలా!
మిమ్మల్ని కన్న తెలంగాణ మట్టి విశ్వమంతా పరిమళిస్తుంది

Copyright © 2015
All rights including copyrights © reserved with the publishers.

*Published by*
**BALU PUBLICATIONS,** Dilsukhnagar, Hyderabad.

**2015**

**వెల : రూ. 130/-**

*For Copies*
All Leading Bookshops in Telangana State and Publications

**గమనిక:** ఈ పుస్తకంలోని సమాచారం పబ్లిషర్స్ అనుమతి లేకుండా కాపీచేసినచో చట్టప్రకారం తగు చర్యలు తీసుకొనబడును.

*Computer Typeseting :* Pandurangarao, C : 9642192967
*Printed at :* Vigneswara Art Printers, DSNR, C : 8885077341

# విషయసూచిక

పేజి నెం.

1. తెలంగాణ ఆర్థిక భవిష్యత్-సమీక్ష ........ 1
2. తెలంగాణ రాష్ట్రం - ఆర్థిక వ్యవస్థ ........ 10
3. తెలంగాణ - వ్యవసాయ రంగం ........ 17
4. తెలంగాణ - పరిశ్రమల రంగం ........ 29
5. తెలంగాణ - సేవా రంగం ........ 38
6. తెలంగాణ - సామాజిక అభివృద్ధి ........ 46
7. తెలంగాణ - ఆర్థిక అవస్థాపన ........ 81
8. తెలంగాణ ఆర్థిక సర్వే - 2013-14 ........ 88
9. తెలంగాణ ఆర్థిక సర్వే - 2014-15 ........ 91
10. తెలంగాణలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ........ 95
11. తెలంగాణ రాష్ట్రంలో జాతీయ పరిశోధనా సంస్థలు ........ 99
12. తెలంగాణ రాష్ట్రం - జనాభా ........ 104
13. తెలంగాణ - సాంఘిక అభివృద్ధి ........ 108
14. తెలంగాణ - ఆర్థిక వృద్ధి ........ 112
15. కేంద్ర బడ్జెట్ 2015-16 ........ 118
16. తెలంగాణ సంక్షేమ పథకాలు ........ 127
17. తెలంగాణ జిల్లాల వారిగా ఎకానమీ ........ 131
18. తెలంగాణ బడ్జెట్ 2015-16 ........ 157

పేజి నెం.


- తెలంగాణ - బ్యాంకింగ్ రంగం ........ 165
- తెలంగాణ రాష్ట్రంలో ఇ-గవర్నెన్స్ ........ 166
- వివిధ రంగాలలో భారతదేశంలో తెలంగాణ రాష్ట్ర వాటా ........ 67
- తెలంగాణ పారిశ్రామిక తీర్మానం ........ 169
- 2011 సామాజిక, ఆర్థిక కుల గణన ........ 173
- గ్రామీణ తెలంగాణ ........ 175
- తెలంగాణ - ఆర్థికవృద్ధి ........ 182
- తెలంగాణ-మానవాభివృద్ధి ........ 183
- తెలంగాణ - వ్యవసాయ అనుబంధ రంగాలు ........ 183
- తెలంగాణ-పరిశ్రమలు ........ 184
- తెలంగాణ - సేవారంగం ........ 186
- తెలంగాణ తొలి బడ్జెట్ ముఖ్యాంశాలు ........ 187
- బడ్జెట్ భావనలు ........ 187


❖ ❖ ❖

# 1. తెలంగాణ ఆర్థిక భవిష్యత్-సమీక్ష

స్వరాష్ట్రంలో తమ ఆశలు, ఆశయాలకు తగ్గట్లు జీవించాలనే తెలంగాణ ప్రజల కల జూన్ 2, 2014న సాకారం అయ్యింది. భారతదేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది. తెలంగాణ ప్రజల బంగారు భవిష్యత్‌కు, స్థానిక వనరులను సమర్థవంతంగా వినియోగించుకొని త్వరగా అభివృద్ధి చెందడానికి పునాది పడింది. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల సుదీర్ఘ ఆశలు, ఆశయాలు, సాకారమై తమ అస్తిత్వాన్ని, తమ భవిష్యత్‌ను తామే రూపొందించుకొనే అవకాశం వచ్చింది. చాలా ఏళ్లుగా సమైక్య పాలనలో అణిచి వేయబడిన తెలంగాణ ప్రజల కోరికలను తీర్చడమనేది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్న పెద్ద సవాళ్ళు.

2014 సెప్టెంబర్ 19న హైదరాబాద్‌లో గౌరవ తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు గారు 14వ ఆర్థిక సంఘ ఛైర్మన్ మరియు సభ్యులతో సమావేశం నిర్వహించి తెలంగాణ ఆర్థిక వనరులు, తెలంగాణ భవిష్యత్ గురించి, ప్రణాళికలు రూపొందన గురించి చర్చించారు.

కాకతీయుల, అసఫ్ జాహీల కాలంలోనే తెలంగాణ స్థానిక ప్రజలు తమ వనరులను ఉపయోగించి అభివృద్ధి చెందే దశ అంతమయింది. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ నిరాదరణ ప్రణాళిక సంఘం అధ్యయనంలో ప్రతిబింబించింది. సమైక్య పాలకుల పక్షపాత విధానాలతో అసమానతలు తారాస్థాయికి చేరాయి. మొత్తం తెలంగాణలోని 10 జిల్లాల్లో 9 జిల్లాలు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధి క్రింద చేర్చబడ్డాయి.

ప్రణాళికా సంఘం 12వ పంచవర్ష ప్రణాళికపై రూపొందించిన ముసాయిదా పత్రంలో తెలంగాణలోని రెండు జిల్లాలు ఖమ్మం, మహబూబ్‌నగర్‌లను అత్యంత ఆకలి జిల్లాలుగా పేర్కొంది. తెలంగాణ సమాజంలో అనేక మంది బడుగు, బలహీన వర్గాలు పేదరికంలో ఉన్నాయి. పన్నెండవ ప్రణాళిక ముఖ్య లక్ష్యాలు అయిన సమ్మిళిత వృద్ధిపై పరిపూర్ణ నమ్మకం ఉంది. వృద్ధి ఫలాలు, ఆర్థిక అవకాశాలు అందరికి అందాలి. అందరూ వృద్ధిలో భాగస్వాములు కావాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రభుత్వం సమ్మిళిత వృద్ధి సాధించడానికి చర్యలు చేపట్టింది.

షెడ్యూల్డ్ కులాల కోసం రూపొందించిన అనేక పథకాలు వారి ఆర్థిక స్థితిని మెరుగు పర్చలేకపోయాయి. వారికి శాశ్వత ఉపాధి కల్పించకుండా ఎన్ని పథకాలు రూపొందించినా అవి సత్ఫలితాలు ఇవ్వవు. గ్రామీణ ప్రాంతాల్లో షెడ్యూల్డ్ కులాలకు శాశ్వత ఉపాధి కల్పించడానికి షెడ్యూల్డ్ కులాల మహిళలకు మూడు ఎకరాల భూమిని కొనుగోలుచేసి ప్రభుత్వం వారికి అందిస్తోంది. ప్రభుత్వం ఈ పథకాన్ని ఆగష్టు 15, 2014న ప్రారంభించింది.

ఈ పంపిణి చేసిన భూమికి శాశ్వత సాగునీటి వసతిని, మొదటి సంవత్సరం పెట్టుబడులను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. 2014-19 ల మధ్య ఎస్.సి.ల అభివృద్ధికి మొత్తం 50,000 కోట్ల రూపాయలు ఖర్చు చేయాలని తెలంగాణ ప్రభుత్వం పథకాలు రూపొందించింది. గిరిజనుల పరిస్థితి మెరుగు పర్చడానికి ప్రభుత్వ

ఉద్యోగాల్లో ఎస్.టి.ల రిజర్వేషన్లు 12 శాతం మేర పెంచాలని నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్ర జనాభాలో అత్యధికంగా ఉన్న బి.సి. వర్గాల వారి అభివృద్ధి కోసం వచ్చే ఐదేళ్ళలో 25,000 కోట్లు, మైనారిటీల సంక్షేమానికి ప్రతి సంవత్సరం 1000 కోట్లు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో వ్యవసాయ రంగం 10 శాతం వాటా కల్గి ఉంది. పరోక్షంగా 50 శాతం ప్రజలకు ఉపాధి కల్పిస్తోంది. కాని సంభవిస్తున్న సహజ విపత్తుల మూలంగా మరియు పెట్టుబడి వ్యయాలు పెరుగుతుండటం వలన రైతులు ఆత్మస్థైర్యం కోల్పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. గ్రామాలలో సంవత్సరాల తరబడి చెరువులు నిరాధారణకు గురి అవడంతో మొత్తం సాగు భూమిలో 84 శాతం బోరు బావులపై ఆధారపడాల్సి వస్తోంది. భూగర్భ నీటి మట్టం రోజు రోజుకు వేగంగా తగ్గుతుండటంతో రాష్ట్రంలో వ్యవసాయం రుతుపవనాలపై ఆధారపడాల్సివస్తోంది. అలాగే వ్యవసాయ రంగంలో ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడులు క్షీణించడం వ్యవసాయ రంగానికి శాపంగా మారింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని మొత్తం 48,000 చెరువులను పునరుద్ధరించాలని "మిషన్ కాకతీయ" ప్రోగ్రాంని ప్రారంభించింది. వ్యవసాయ ఉత్పాదకత పెంచడానికి పెట్టుబడి చాలా అవసరం. అది పేదరిక విషయ వలయాన్ని ఛేదించి స్థూల ఆర్థిక సమస్యలను పరిష్కరించి అధిక ద్రవ్యోల్బణాన్ని తగ్గిస్తుంది. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం రైతుల రుణాలను విడతల వారిగా మాఫీ చేస్తుంది.

అధిక అభివృద్ధికి, సుదీర్ఘ వృద్ధికి పారిశ్రామికీకరణ ఎంతో అవసరం. ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలమైన పారిశ్రామిక విధానాలు రూపొందించింది. ప్రభుత్వం రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పరిశ్రమలకు అనుకూలమైన ప్రభుత్వ మిగులు భూములను గుర్తించింది. పరిశ్రమలకు విద్యుత్ లోటును పూడ్చడానికి కొత్తగా విద్యుత్ తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసి ఉత్పత్తి సామర్థ్యం పెంచాలని నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా త్రాగునీటి గ్రేడ్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి పైపుల ద్వారా సురక్షిత త్రాగునీరు అందించడం ప్రభుత్వం లక్ష్యం. దీని కోసం అన్ని సాగునీటి ప్రాజెక్టులలో 10 శాతం నీటిని తాగు నీటి కోసం ఉపయోగించనుంది. అన్ని ప్రాజెక్టులను గ్రామాలను పైపులైన్లతో అనుసంధానిస్తారు.

| | | |
|---|---|---|
| **మొత్తం తెలంగాణ భౌగోళిక విస్తీర్ణం** | **-** | **1,14,840 చ.కి.మీ.** |
| **జనాభా** | **-** | **3,51,94,000** |
| **GSDP లో వ్యవసాయ రంగ వాటా** | **-** | **17%** |
| **పరిశ్రమల వాటా** | **-** | **27%** |
| **సేవల రంగం వాటా** | **-** | **56%** |

సంక్షేమం కోసం ఖర్చుచేసే ప్రతి పైసా కూడా లబ్ధిదారులకు చేర్చడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆగష్టు 19, 2014న సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించింది. ఒక్క రోజే

నిర్వహించిన ఈ సర్వేలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ సర్వే ద్వారా సేకరించిన సమాచారం ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా లబ్దిదారులకు చేరడానికి, అనర్హులను ఏరివేయడానికి ఉపయోగపడింది.

తెలంగాణలో పచ్చదనాన్ని వృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ హరితహారం" అనే కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో అడవుల శాతాన్ని 25.16 నుంచి 33 శాతానికి పెంచాలని నిర్ణయించింది. హరితహారం ద్వారా క్షీణించిన అడవులను వృద్ధి చేయడం, అడవులను రక్షించడం, లక్ష్యాన్ని సాధించగలమని ప్రభుత్వం నమ్మింది. వచ్చే మూడేళ్ళలో మొత్తం 230 కోట్ల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. మొక్కల పెంపకానికి నర్సరీలను గుర్తించింది. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో 40 లక్షల మొక్కలను నాటాలని ప్రభుత్వ లక్ష్యం. స్థానికంగా ఉన్న సంస్థల బలోపేతం, ప్రజల అవసరాలు తీర్చడానికి స్థానిక సంస్థలు స్వయం సంవృద్ధి సాధించాలి. ఈ లక్ష్యాలను సాధించడానికి ప్రభుత్వం కొత్త విధానాలను రూపొందిస్తుంది. వివిధ రంగాలను అధ్యయనం చేసి, ఆయా రంగాల్లోని అవకాశాలను, సవాళ్ళను గుర్తించి వాటిని సాధించడానికి వ్యూహాల తయారీకి ఈ సాంఘిక ఆర్థిక ధృక్పథం ఎంతోగానో ఉపయోగపడనుంది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటసారిగా ప్రచురించిన సామాజిక, ఆర్థిక సర్వే రాష్ట్ర స్థూల ఆర్థిక సూచీలను, రాష్ట్ర భౌతిక, సాంఘిక అవస్థాపన సౌకర్యాలను వివరిస్తుంది.

**G.S.D. లో వివిధ రంగాల వృద్ధిరేటు (2004-05 నాటి స్థిర ధరల్లో)**

| | 2004-10 | 2010-11 | 2011-12 | 2012-13 | 2013-14 |
|---|---|---|---|---|---|
| వ్యవసాయ రంగం | -12.5 | 19.4 | -0.1 | 63 | 4.6 |
| పారిశ్రామిక రంగం | 2.3 | 16.3 | 10.4 | -0.9 | 2.7 |
| సేవల రంగం | 4.8 | 18.3 | 8.5 | 6.9 | 7.2 |

# తెలంగాణ ఆర్థికాభివృద్ధికి సవాళ్ళు, అవకాశాలు మరియు వ్యూహాలు

తెలంగాణను అభివృద్ధికి చిహ్నంగా మార్చడానికి, అనేక సవాళ్ళను, ఉత్సాహవంత వాతావరణాన్ని, అపరిమిత అవకాశాలను అందుకోవడానికి నాయకత్వానికి ముందు చూపు, ధైర్యాన్ని, పరిష్కారాన్ని సామాజిక, ఆర్థిక సర్వే తెలియజేస్తుంది. తెలంగాణ ప్రాంతంలో లభించే సహజ, మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకొని అసమానతలను తొలగించి వేగంగా అభివృద్ధి చేయడం ద్వారా "నవ తెలంగాణ" సాధ్యం అవుతుంది.

## తెలంగాణ తలసరి ఆదాయం (ప్రస్తుత ధరల్లో)

| సంవత్సరం | తలసరి ఆదాయం (రూపాయల్లో) | వృద్ధిరేటు |
|---|---|---|
| 2004-05 | 24,409 | - |
| 2005-06 | 28,987 | 18.8 |
| 2006-07 | 33,381 | 15.2 |
| 2007-08 | 39,652 | 18.8 |
| 2008-09 | 49,114 | 23.9 |
| 2009-10 | 51,955 | 5.9 |
| 2010-11 | 66,951 | 28.9 |
| 2011-12 | 73,930 | 10.4 |
| 2012-13 | 83,020 | 12.3 |
| 2013-14 | 93,151 | 12.2 |

**సవాళ్ళు**

తెలంగాణ రాష్ట్రం గత కొంత కాలంగా మంచి ప్రగతి సాధిస్తున్నట్లు స్థూల ఆర్థిక సూచీల ద్వారా తెలుస్తున్నా అనేక బలహీనతలు ముఖ్యంగా సామాజిక రంగ గణాంకాలు నిరాశపరుస్తున్నాయి. మానవాభివృద్ధి సూచీలను మెరుగు పర్చడానికి, అంతరాలను తొలగించడానికి బలమైన చట్రాలు గల పథకాల రూపకల్పన అత్యావశ్యకం.

2004-05 నుంచి 2013-14 మధ్య దశాబ్దంలో రాష్ట్రం సగటున 9.8 శాతం మేర వార్షికంగా వృద్ధి నమోదు చేసుకుంది. ఇదే కాలంలో జాతీయ సగటు 7.6%, వ్యవసాయ రంగం 7.2% మేర వృద్ధి చెందగా జాతీయ సగటు 3.9% మాత్రమే. పారిశ్రామిక రంగం 9.4% వృద్ధి చెందింది. జాతీయ పారిశ్రామిక వృద్ధిరేటు సగటు 6.9% సేవల రంగానికి వస్తే రాష్ట్ర సేవల రంగం 10.9% మేర వృద్ధి చెందగా జాతీయ సగటు 9.1% మాత్రమే. G.S.D. లో వృద్ధిరేటు 2009-10లో శిఖర స్థాయికి చేరుకొని అది అక్కడ నుండి 2012-13లో 4.5 శాతానికి పడిపోయింది.

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందున్న సవాళ్ళు**

- తయారీ రంగంలో సమ్మిళిత వృద్ధి సాధించడం.
- పెట్టుబడుల కొరత, రుణాలు, రుతుపవనాలు సమన్వయ వేగం, తగ్గుతున్న భూగర్భ జలం, తక్కువ నీటిపారుదల ప్రభుత్వం ముందున్న పెద్ద సవాళ్ళు.

- 50 శాతం మందికి పైగా ఆదారపడిన వ్యవసాయ రంగంలో ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడులు తగ్గడం. దీనిని తిరిగి పెంచడం ఒక సవాల్.
- తెలంగాణలో వ్యవసాయం ఎక్కువ శాతం బోరుబావుల మీద ఆధారపడింది. భూగర్భ జలాలు తగ్గడం వల్ల వ్యవసాయం విస్తరణ తగ్గింది. దానిని తిరిగి పెంచడం.
- గత ప్రభుత్వాలు గొలుసుకట్టు చెరువులను నిర్లక్ష్యం చేయడం, వ్యవసాయానికి తక్కువ నాణ్యత గల విద్యుత్ ఇవ్వడం వల్ల వాటిని అభివృద్ధి చేయడం ఒక సమస్యగా మారింది.
- పంట పండిన తర్వాత నిల్వచేసే పరిజ్ఞానం రైతులకు లేకపోవడం.
- సన్నకారు రైతులకు తగిన ప్రోత్సాహం లేకపోవడం. రైతులకు పంటలపై పరిజ్ఞానం కల్గించడం కూడ ఒక సవాల్.
- పెద్ద నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తిచేయడానికి అధిక పెట్టుబడులను సమీకరించడం.
- తెలంగాణలో పాల ఉత్పత్తిని పెంచడం.
- అడవులు తగ్గి క్రమక్షయాన్ని పెంచుతున్నాయి. అటవీ సాంద్రత తగ్గి, వ్యర్థాలు పర్యావరణ సమతౌల్యాన్ని దెబ్బతీస్తున్నాయి. దానిని కాపాడటం కూడ ఒక సవాళ్ళు.
- పరిశ్రమలను తెలంగాణలోని అన్ని జిల్లాలలో ఏర్పాటు చేసి ప్రాంతీయ అసమానతలను రూపుమాపడం.
- తయారీ రంగంలో వృద్ధి పెంచడం.
- తెలంగాణలో మానవాభివృద్ధి సూచీని మెరుగుపరచడానికి నాణ్యమైన విద్య, వైద్యం, రక్షిత త్రాగునీరు అందించడం సవాల్.
- అక్షరాస్యత పెంచడం, శిశుమరణాలు, ప్రసూతి మరణాలు స్థిరంగా ఉంచడం, సాంఘిక లబ్దిలో చోటుచేసుకున్న అవకతవకలను సరిదిద్దడం.
- తెలంగాణ రాష్ట్రంలో మొత్తం జనాభాలో 85% బలహీన వర్గాలు, షెడ్యూల్డ్ కులాలవారు 15.4%, గిరిజనులు 9.3% ఉన్నారు. వీరి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి.
- గ్రామాలు, పట్టణాలలో జీవన ప్రమాణాల అసమానతలు పెరగడం ముఖ్య సవాళ్లుగా మారాయి.
- పారిశుద్య సౌకర్యం ప్రజలందరికి అందించడం.
- తెలంగాణ ఆర్థిక రంగానికి, సమాజానికి పరిపాలనకు అనువైన విధానాలు రూపొందించుకొని సమ్మిళిత, సుస్థిర వృద్ధిని సాధించడం తెలంగాణ ప్రభుత్వానికి ఉన్న ప్రధాన సమస్య.

**తెలంగాణ ఆర్థిక అభివృద్ధికి అవకాశాలు**

- తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ బహుళ సంస్కృతులతో కూడిన నగరం. ఈ నగరం తెలంగాణ మొత్తం జనాభాలో 30% వాటాను కల్గి ఉంది. అత్యధిక ఆదాయాన్ని రాష్ట్రానికి హైదరాబాద్ నగరమే అందిస్తోంది. హైదరాబాద్ నగరం ఇప్పటికే అంతర్జాతీయ పెట్టుబడిదారులకు ఆకర్షణీయ ప్రాంతంగా ఉంది.

హైదరాబాద్ చుట్టూ అవుటర్ రింగ్‌రోడ్డు, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, ఎగుమతులకు అనువైన సాఫ్ట్‌వేర్ పరిశ్రమ, ఫార్మా, బయోటెక్, పరికరాలు తయారీ చేసే పరిశ్రమల్లో 70 శాతం సూక్ష్మ, చిన్న మరియు మద్యతరహా పరిశ్రమలు, వాటిలో కొన్ని భారీ పరిశ్రమలకు అనుబంధ పరిశ్రమలుగా ఉండి అవకాశాలను అందిపుచ్చుకోడానికి సిద్ధంగా ఉన్నాయి.

- తెలంగాణ రాష్ట్రం వివిధ రకాల నేలలు, శీతోష్ణస్థితి, పరిస్థితులను కల్గి ఉండటం వలన తెలంగాణ విత్తన బాండాగారంగా తయారు కావడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయి.
- తెలంగాణ రాష్ట్రంలో అనేక వృక్ష, జంతు జలాలు ఉండటం వలన, వ్యవసాయ ఉద్యాన విశ్వవిద్యాలయాల పరిశోధన సామర్థ్యం, పరిశోధనా సంస్థలు అయిన ఇక్రిసాట్ ఉండటం వల్ల వ్యవసాయ రంగాన్ని రాష్ట్రాభివృద్ధికి వృద్ధి యంత్రంగా ఉపయోగించుకునే అవకాశం ఉంది.
- తెలంగాణ జిల్లాలో పంటల ఉత్పాదకతను పెంచడానికి అవకాశం ఉంది.
- పశుగణం రంగంలో పౌల్ట్రీని ఒక పరిశ్రమగా గుర్తించి ప్రోత్సాహకాలు అందించి తద్వారా పౌల్ట్రీ ఎగుమతులు పెంచే అవకాశం ఉంది.
- తెలంగాణలో భారీ, మద్య తరహా పరిశ్రమలు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి.
- తెలంగాణ జిల్లాల్లో ఆహార శుద్ధి, అటవీ ఉత్పత్తులు, ఖనిజ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు వీలుంది.

**తెలంగాణ ఆర్థికాభివృద్ధికి వ్యూహాలు**

సుస్థిర, సమానమైన సమ్మిళిత వృద్ధికి భవిష్యత్తు విధానాలను నిర్ణయించడానికి 14 టాస్క్ ఫోర్స్‌లను ఏర్పాటు చేశారు.

- వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం.
- తెలంగాణను దేశ విత్తన కేంద్రంగా చేయడం.
- నాణ్యమైన ఇన్‌పుట్‌లను అందించడం.
- రైతులు, వ్యవసాయ, అనుబంధ రంగాలకు భీమా సౌకర్యం కల్పించడం, ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడం.
- రైతులకు మార్కెట్ ప్రోత్సాహకాలను అందించడం.
- తెలంగాణ వాటాగా దక్కిన సాగునీటి జలాలను సద్వినియోగం చేసుకోవడం.
- గొలుసుకట్టు చెరువులను అభివృద్ధి చేయడం.
- కాకతీయుల కాలం నాటి సాగునీటి వ్యవస్థ పునరుద్ధరణ చేయడం.
- వాననీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు కార్యక్రమాలు నిర్వహించడం.
- గ్రీన్‌హస్‌లను ఏర్పాటు చేయడం.
- సాంప్రదాయేతర ఇంధన వనరులను ఉపయోగించుకోవడం.

- కొన్ని ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా రొయ్యల సాగు చేపట్టడం.
- వాణిజ్యపరమైన డైరీలకు తగిన ప్రోత్సాహం ఇచ్చేలా విధానాల రూపకల్పన చేయడం.
- సాగునీటి ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయడం.
- గొలుసు కట్టు చెరువులను పునరుద్ధరించడం.
- వచ్చే ఐదేళ్ళలో 45,300 చెరువుల పునరుద్ధరణ.

**వ్యవసాయం GSDP లో వివిధ ఉపరంగాల వాటా**

| **ఉపరంగం** | **2006-07** | **2013-14** |
|---|---|---|
| పంటలు | 64.1 | 56.1 |
| లైవ్‌స్టాక్ | 24.8 | 32.5 |
| ఫిషరీస్ | 2.3 | 4.3 |
| పశుగణం వాటా | 4.3 | 4.5 |
| అడవులు | 8.8 | 7.1 |

**తెలంగాణ వ్యవసాయ సమాచారం**

| | |
|---|---|
| నికర సాగు విస్తీర్ణం | 49.61 లక్షల హెక్టార్లు |
| అటవీ విస్తీర్ణం | 27.43 లక్షల హెక్టార్లు |
| ప్రస్తుతం వృదాగా ఉన్న భూములు | 9.60 లక్షల హెక్టార్లు |
| వ్యవసాయేతర వినియోగ భూమి | 8.95 లక్షల హెక్టార్లు |
| సాగు చేయని భూములు | 6.15 లక్షల హెక్టార్లు |
| ఇతర బీడు భూములు | 7.17 లక్షల హెక్టార్లు |
| పశువుల మేత, చెట్ల పెంపకానికి | 5.93 లక్షల హెక్టార్లు |

- రాష్ట్రంలో అటవీ విస్తీర్ణాన్ని ప్రస్తుత 25.16% నుంచి 33% కు పెంచడం.
- వచ్చె మూడేళ్ళలో హరితహరం కార్యక్రమం ద్వారా మొత్తం 230 కోట్ల మొక్కలను నాటడం.

**తెలంగాణను - విత్తన బాండాగారంగా మార్చడానికి తీసుకోవాల్సిన చర్యలు**

- విత్తన ఉత్పత్తిని పెంపొందించడం, కంపెనీలకు నవీన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడం.
- రైతులకు తగిన మార్కెట్ సమాచారం అందించడం.
- రైతులకు రుణవసతి కల్పించడం.

- దళారులను తగ్గించడం.
- విత్తనాల నిల్వ సౌకర్యాలను కల్పించాలి.
- వ్యాపారులకే కాకుండా విత్తన పెంపకదారులకు ప్రోత్సాహకాలు అందించేటట్లు చర్యలు తీసుకోవాలి.
- నూనెగింజలు, పప్పు ధాన్యాల కొరకు విత్తన బ్యాంకులు ఏర్పాటు చేయాలి.
- ఆముదం విత్తన ఉత్పత్తిని ప్రోత్సహించాలి.
- వ్యవసాయ విస్తరణ కార్యక్రమాన్ని సాంద్రీకరించాలి.
- రైతులకు తగిన శిక్షణ ఇవ్వడం.
- పరిశోధన అభివృద్ధి కార్యక్రమాలకు తగినంత ఆర్థిక సహాయం అందించడం.
- రైతులకు వాణిజ్య పంటల మీద అవగాహన కల్పించాలి.
- గ్రామాల సముదాయానికి ఒక శీతల గిడ్డంగిని ఏర్పాటు చేయాలి.
- రైతులను అధిక ఆదాయం వచ్చె పంటల వైపు దృష్టి మరల్చాలి.
- నీటి వినియోగాన్ని తగ్గించి సూక్ష్మ సేద్యం, వాటర్‌షెడ్ పరిజ్ఞానం, బిందుసేద్యం, స్ప్రింకర్లను ఉపయోగించి పంటలను పండించే విధానాన్ని అభివృద్ధి పరచాలి.
- ప్రత్యేక ప్రాంతాల్లో అధికంగా పండించే పంటలకు పంటల కాలనీలు ఏర్పాటు చేసి ఉత్పాదకతను పెంచాలి.
- రైతులకు నూతన వ్యవసాయ యంత్రాలపైన పరిజ్ఞానం కల్గించాలి.
- రైతులకు మద్దతు ధర అందించడానికి ప్రభుత్వం కొన్ని విధానపరమైన చర్యలు తీసుకోవాలి.
- ప్రైవేట్ భాగస్వామ్యంలో వ్యవసాయ ఎగుమతుల జోన్ల ద్వారా శుద్ధి మరియు మార్కెటింగ్ నిర్వహించాలి.
- మార్కెటింగ్ వ్యవస్థను మరింత అభివృద్ధి చేయాలి.
- వ్యవసాయ, అనుబంధ రంగాలు మొత్తంగా తక్కువ ప్రీమియం చెల్లింపులో భీమా కవరేజిని పొందే ఏర్పాటు చేయాలి.

**జిల్లాల వారి పంటల సాంద్రత 2012-13**

| **జిల్లా** | **పంటల సాంద్రత** |
|---|---|
| నిజామాబాద్ | 1.63 |
| కరీంనగర్ | 1.37 |
| వరంగల్ | 1.34 |
| మెదక్ | 1.26 |
| నల్గొండ | 1.19 |

| | |
|---|---|
| ఖమ్మం | 1.12 |
| మహబూబ్‌నగర్ | 1.11 |
| రంగారెడ్డి | 1.10 |
| ఆదిలాబాద్ | 1.07 |

- రాష్ట్రంలో పాల ఉత్పత్తిని పెంచడానికి సంకరీకరణ కార్యక్రమం తప్పనిసరి.
- మేలు జాతి పశువుల పెంపకం ద్వారా అధిక పాల ఉత్పత్తిని పొందవచ్చు.
- వాణిజ్య స్థాయిలో డెయిరీలను అభివృద్ధి చేయడానికి వాటికి వ్యవసాయ హోదా ఇవ్వడం ద్వారా డెయిరీని అభివృద్ధి చేయవచ్చు.
- మత్స్య సహకార సంఘాలను బలోపేతం చేయడానికి మత్స్య కారులకు ఉపాధికి బరోసా, రక్షణ ఇవ్వాలి.
- ప్రభుత్వం హరితహరం పథకం ద్వారా మొక్కలను నాటి అడవుల శాతాన్ని పెంచాలని నిర్ణయించింది.
- సర్వజనీన ప్రాథమిక, సెకండరీ విద్య, కెజీ టూ పీజీ వరకు ఉచిత విద్యను అందించడం ద్వారా తెలంగాణ అభివృద్ధి చేయవచ్చు.
- గ్రామాలలో అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలి.
- ICDS, NDCC తక్కువ నిర్వహణ ఖర్చుతో పేద పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు బలవర్ధకమైన ఆహారం అందించాలి.
- పరిశ్రమలకు అందించే ప్రోత్సహకాల దుర్వినియోగాన్ని అరికట్టాలి.
- పరిశ్రమలకు స్టాంపు డ్యూటి మినహాయింపు, తక్కువ ధరకు విద్యుత్ అందించడం, వ్యాట్ తిరిగి ఇవ్వడం, సబ్సిడికి భూమి ఇవ్వడం, పెట్టుబడి రాయితీ, పన్ను రాయితీలు ఇవ్వాలి.
- రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ముఖ్యంగా 12 ముఖ్య రంగాలపై దృష్టిపెట్టాలి. జీవశాస్త్రాలు-బల్క్ డ్రగ్స్, టీకాలు, న్యూట్రా న్యూటికల్స్ మరియు ఔషదాలు, ఐటి హార్డ్‌వేర్ మరియు సెమికండక్టర్లు, ఇంజనీరింగ్, ఎవియేషన్, ఏరోస్పేస్ మరియు రక్షణ రంగం, ఆహార శుద్ధి పోషకాహారం, ఆటోమొబైల్స్ మొదలగునవి.
- భారీ పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం మూడు లక్షల ఎకరాలను ప్రభుత్వం గుర్తించింది.

**GSDP (2004-05) స్థిర ధరలలో తెలంగాణ వృద్ధిరేటు**

| | 2011-12 | 2012-13 | 2013-14 |
|---|---|---|---|
| వ్యసాయరంగం | -0.09 | 6.25 | 4.58 |
| పారిశ్రామిక రంగం | 10.43 | -0.90 | 2.70 |
| సేవారంగం | 8.49 | 6.88 | 7.15 |
| GSDP మొత్తం | 7.77 | 4.51 | 5.55 |

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Telangana+Economy**

* * *